



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, నవంబరు 7, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి: ఈసీకి బీఆర్ఎస్ విజ్ఞప్తి

రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని విజ్ఞప్తి

హెూంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందని ఫిర్యాదులో పేర్కొన్న బీఆర్ఎస్

పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని వెల్లడి






## అరెస్ట్ చేస్తే కారణం నాకు రాతపూర్వకంగా చెప్పాలి: సుప్రీంకోర్టు

ప్రతి అరెస్టుకూ రాతపూర్వక వివరాలు తప్పనిసరి -సర్వోన్నత న్యాయస్థానం

నిందితునికి అర్థమయ్యే భాషలో వివరించడం కచ్చితమని స్పష్టం

చట్టపర నిబంధనలు, నేరాల వివరాలు వెంటనే తెలియజేయాలి

మౌఖికంగానైనా చెప్పకపోతే అరెస్టు చెల్లదని హెచ్చరిక

# బిహార్‌లో తొలి దశలో 64.66 శాతం పోలింగ్

రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని రికార్డు స్థాయి ఓటింగ్

మహిళా ఓటర్ల భారీ భాగస్వామ్యం

ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్



పట్నా, నవంబర్ 7: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో ఓటర్ల ఉత్సాహం రికార్డులు బద్దలు కొట్టింది. ఎన్నికల సంఘం ప్రకారం, ఈ దశలో 64.66 శాతం పోలింగ్ నమోదై రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా నిలిచింది. 18 జిల్లాల్లోని 121 స్థానాల్లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పండుగ వాతావరణంలో ఓటింగ్ సాగింది. మొత్తం 3.75 కోట్ల ఓటర్లలో సగం కంటే ఎక్కువ మంది తమ హక్కును వినియోగించారు. మహిళలు పెద్ద ఎత్తున

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ పోటీలో మా గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

జూబ్లీహిల్స్‌లో ప్రజాభిప్రాయం పూర్తిగా మా వైపే ఉంది

ఈ ఎన్నిక తీర్పు కాదు, కానీ బీజేపీ శక్తిని చూపిస్తుంది

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో మా పార్టీకి సంబంధం లేదు

సీఎం రేవంత్ వ్యక్తిగత విమర్శలతో దిగజారారు

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం పెద్ద నిధులు ఇస్తోంది



హైదరాబాద్, నవంబర్ 7: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రజా మద్దతు పూర్తిగా బీజేపీ పక్షాన ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. ఈ పోటీని ప్రభుత్వంపై ప్రజా తీర్పుగా కాకుండా, పార్టీ బలాన్ని అంచనా వేసే సందర్భంగా చూడాలని ఆయన సూచించారు. తాజా ఎన్నికల్లో బీజేపీ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా పెరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో పరిమిత సీట్లు సాధించినప్పటికీ, లోక్‌సభలో సమాన శాతం స్థానాలు గెలిచామని గుర్తుచేశారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికలు ఆ రాజకీయ మార్పుకు ఉదాహరణలని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో భవిష్యత్తులో ఎటువంటి పొత్తు ఉండదని స్పష్టంచేస్తూ, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్‌ల మధ్య

(మిగతా 2వ పేజీలో)



## కేటీఆర్ వలనే మాగంటి మృతి

"గోపీనాథ్ తల్లి మాటలే చెబుతున్నా" కేంద్రమంత్రి బండి సంజయ్

రేవంత్ రెడ్డి దమ్మంటే సమగ్ర విచారణ జరిపించాలంటూ సవాల్

సీఎం పదవి కోసం కేటీఆర్ ఏమైనా చేస్తారని విమర్శ

కవితకు "తండ్రి బాగోగులు చూసుకో" అంటూ బండి సూచన

హైదరాబాద్, నవంబర్ 7 : మాగంటి గోపీనాథ్ మరణానికి కేటీఆర్‌నే బాధ్యుడని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది గోపీనాథ్ తల్లి స్వయంగా చేసిన వ్యాఖ్యేనని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని బండి డిమాండ్ చేశారు. గురువారం రాత్రి బోరబండలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ, "కేసీఆర్ మూరుడైతే ఆయన కుమారుడు మరింత మూరుడు. సీఎం పదవి కోసం కేటీఆర్ ఏమైనా చేయగలడు" అని అన్నారు. తండ్రి పట్ల ప్రేమ చూపాలని ఎమ్మెల్సీ కవితకు సూచిస్తూ, "కవితక్కా అప్పుడప్పుడు తండ్రిని చూసుకుంటూ ఉండు" అని అన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఫామ్‌హౌస్ వరకు

(మిగతా 2వ పేజీలో)

# నిర్లక్ష్యం వద్దు..: సీఎం రేవంత్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకం

ప్రతి ఓటరిని నేను స్వయంగా కలుస్తాననే ధీమా అందరికీ కలగాలి.

బీఆర్ఎస్, బీజేపీ చేసే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పికొడతాం.

మేము చేపట్టిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్తామనే నమ్మకం ఉంది.

కాంగ్రెస్ విజయంపై నాకు పూర్తి విశ్వాసం : సీఎం రేవంత్



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజల దృష్టి అంతా జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కేంద్రీకృతమైందని, ఈ ఎన్నికను ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీ నేతలకు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన అధికారిక నివాసానికి సమీపంలో గురువారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సమక్షంలో సీఎం రేవంత్ అందుబాటులో ఉన్న మంత్రులు, ఆయా డివిజన్లకు ఇన్‌చార్జీలుగా ఉన్న నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం ఈ ఉపఎన్నిక కాంగ్రెస్‌కే కాదు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ప్రతిష్టాత్మకమని గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న అసత్య ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. ప్రజల వద్దకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని మంత్రులు, పార్టీ నాయకులకు సూచించారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. ఈ రెండు నెలల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రూ.200 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అధికారంలో కొనసాగితే రూ.400 కోట్లు కేటాయించి 4 వేల డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. అలాగే నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాలు, సన్నబియ్యం పంపిణీ, రుణమాఫీ, మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేసే పథకాలకు శ్రీకారం చుట్టిన అంశాలను ప్రజలకు చెప్పాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్వేలు, నిఘా నివేదికలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఉపఎన్నికలో ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వేర్వేరు సంస్థల నుంచి తెప్పించిన సర్వేలను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు. అనంతరం ఆయన ఒక్కో మంత్రితో విడిగా సమావేశమై క్షేత్రస్థాయి పరిస్థితులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి మంత్రులు, పార్టీ నేతలకు 4 రోజుల ప్రచార టైమ్‌టేబుల్ ఇచ్చారు. గెలుపుపై ధీమా ఉన్నప్పటికీ, ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. ప్రతి మంత్రికి కేటాయించిన డివిజన్లలోనే ఉండి ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఉదయం 5 గంటలకు నియోజకవర్గంలోని పార్కులకు వెళ్లి మార్నింగ్ వాక్ చేసే వారిని కలవాలని, ఉదయమంతా బస్తీలు, కాలనీల్లో పర్యటించి మధ్యాహ్నం తర్వాత తిరిగి 4 గంటలకు ప్రచారం ప్రారంభించి రాత్రివరకూ కొనసాగించాలని సూచించారు. శుక్రవారం నుంచి మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. పాదయాత్రల కంటే ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలవడం

(మిగతా 2వ పేజీలో)



## చొరబాటుదారుల కోసం మా ప్రజలను బలి చేయమంటారా?

మా సంప్రదాయాలను ఓటు బ్యాంకు కోసం తూలనాడుతారా?

మా దేశం కోసం నేను చేసిన అభివృద్ధిని చూడండి.

జంగిల్‌రాజ్ నుంచి బిహార్‌ను బయటకు తీశాం: ప్రధానమంత్రి మోదీ

మా ప్రజల భద్రతే నా ప్రాధాన్యం ం పరాయివాళ్లది కాదు. భాగల్పూర్, నవంబర్ 7: బిహార్‌లో ఎన్నికల ప్రచారం వేడెక్కిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమి దేశ భద్రత కంటే చొరబాటుదారుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆయన ఆరోపించారు. బిహార్‌లోని భాగల్పూర్, అరారియా జిల్లాల్లో గురువారం జరిగిన సభల్లో మోదీ మాట్లాడుతూ, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సంప్రదాయాలను త్యజిస్తున్నారని విమర్శించారు. అయోధ్య రామాలయాన్ని ఇప్పటివరకు దర్శించని నాయకులు నిశాద్‌రాజ్, మాత శబరి, మహర్షి వాల్మికి వంటి పవిత్ర క్షేత్రాలను కూడా విస్మరించారని ఆయన తెలిపారు. విపక్షాలు వెనుకబడిన వర్గాల పట్ల ద్వేషభావంతో వ్యవహరిస్తున్నాయని మోదీ ఆరోపించారు. "జంగిల్‌రాజ్ పాలనలో బిహార్ వెనుకబడింది. ఆ కాలంలో అభివృద్ధి శూన్యంగా మారింది. నేడు రహదారులు, వంతెనలు, విద్యా సంస్థలు నిర్మాణమవుతున్నాయి. ఈ ప్రగతిని కొనసాగించాలంటే ఎన్డీయేను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి," అని ప్రధాని ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ, చొరబాటుదారుల సమస్య దేశ భద్రతకు పెద్ద సవాలుగా మారిందని హెచ్చరించారు. "వారిని ప్రోత్సహించడం ప్రజల పట్ల అన్యాయం. అక్రమంగా వచ్చినవారిని

(మిగతా 2వ పేజీలో)

# దేవరకొండలో సబ్సిడీ వేరుశెనగ విత్తనాల అక్రమ తరలింపు!

## వంద బస్తాలకు పైగా కదిరి వేరుశెనగ స్వాధీనం

**క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ శూన్యం**

**దళారుల ఆధ్వర్యంలో అధికారుల ప్రేక్షక పాత్ర పోషించిన అధికారులు**

**నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా దళారుల (కదిరి) వేరుశెనగ విత్తనాల దందా**





దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ :::::: దేవరకొండ పట్టణంలో గురువారం నాడు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయాల్సిన (కదిరి) రకం వేరుశెనగ విత్తనాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని వ్యవసాయ శాఖ అధికారులు పట్టుకున్నారు. సుమారు 150కు పైగా బస్తాలు ఉన్న ఈ డీసీఎం వాహనాన్ని వ్యవసాయ అధికారులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న స్థానిక దేవరకొండ అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏవో) సంఘటన స్థలానికి చేరుకుని డీసీఎం వాహనం, అందులోని బస్తాలను పరిశీలించారు. రైతులకు మాత్రమే కేటాయించిన సబ్సిడీ విత్తనాలను ఎలాంటి సరైన పత్రాలు (డీసీఎం పేపర్లు) లేకుండానే తరలిస్తుండటంపై ఏవో డీసీఎం యజమానిని చరవాణి ద్వారా ఇతర వ్యక్తులను ప్రశ్నించారు. అధికారి ప్రశ్నించిన డీసీఎం డ్రైవర్ స్పందించకపోవడం తో పలు అనుమానాలు లేవనెత్తాయి.

**వేరుశనగ విత్తనాల తరలింపులో దళారుల పాత్ర::::::::**

దేవరకొండ నియోజకవర్గం లో సబ్సిడీ వేరుశెనగ విత్తనాలను కేవలం నమోదిత రైతులు మాత్రమే తీసుకొని తమ పొలాలకు తరలించుకోవాల్సి ఉండగా, ఇక్కడ మధ్య దళారుల సహకారంతో తరలింపు జరుగుతున్నట్లు ప్రాథమికంగా అధికారులు అనుమానిస్తున్నారు. కొంతమంది రైతులను మోసం చేసి లేదా వారి పేర్లను ఉపయోగించుకుని దళారులు ఈ విత్తనాలను అధిక ధరకు అమ్ముకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సబ్సిడీ విత్తనాలు ఏర్పాటు చేసిన రైతు వేదికల వద్దనే దళారులు అధికారులతో పాటు తిష్ట వేసి కూర్చోవడం చోద్యమే. ఇదంతా చోద్యం చూస్తున్న అధికారులు దళారులతోపాటు కమిషన్ల బాగోతం మొదలుపెట్టారన్న గుసగుసలు ఆయా మండల కేంద్రంలో జోరుగా ప్రచారం సాగడం గమనార్హం.

**వ్యవసాయ అధికారుల స్పందన కరువుపై విమర్శలు:**

సబ్సిడీ విత్తనాల అక్రమ తరలింపు జరిగిందంటే, క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేదన్న అనుమానాలు లేకపోలేదు అని స్థానిక రైతులుఆరోపిస్తున్నారు. దళారులు యథేచ్ఛగా రైతులను మోసం చేస్తూ సబ్సిడీ పథకాలను దుర్వినియోగం చేస్తుంటే, అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఎన్ని విమర్శలు వచ్చినా ఇలాంటివి విమర్శలకు అధికారులకు చీమకుట్టినట్టైనా లేకపోవడం, ప్రభుత్వాలు ప్రజలకు సబ్సిడీ ద్వారా ఇచ్చే విత్తనాలను పక్కదారి పట్టించడంలో అధికారుల పాత్ర ఎంత ఉందో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు స్పందించే తీరు గుమ్మడికాయల దొంగలు ఎవరంటే వారికి వారే భుజాలు తరుపుకున్నట్టు ఉంది. ప్రస్తుతం డీసీఎం వాహనం మరియు వేరుశెనగ బస్తాలను వ్యవసాయ శాఖ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమ తరలింపు వెనుక ఉన్న దళారుల పాత్రపై వ్యవసాయ శాఖ ఏవో పూర్తిస్థాయిలో ఆరా తీస్తున్నారు.దర్యాప్తు అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. సబ్సిడీ విత్తనాలను దళారులకు అమ్మేవారిపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ విషయమై జిల్లా అధికారి కి ఏవో చరవాణి ద్వారా సంప్రదించగా దళారులు ఎవరైనా ఉపేక్షించేది లేదంటూనే అక్రమంగా తరలిస్తున్న విత్తనాల వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి వాటికి సంబంధించిన రైతులు వచ్చినప్పుడే ఆ వాహనంలోని విత్తనాలను వారికి ఇవ్వవలసిందిగా జిల్లా అధికారి సూచిస్తూ ఉండటం కొసమెరుపు అయితే ఆ విత్తనాలు తమ గ్రామానికి చెందిన అంటూ చందంపేట మండలం లోని కంబాలపల్లి,పొగిళ్ల గ్రామాలకు చెందిన రైతుల వంటి ఒక వ్యక్తి అధికారి పట్ల సంభాషించడంతో అదే సమయంలో చరవాణి ద్వారా మాటలున్న జిల్లా అధికారి వాహనంలో ఉన్న విత్తనాలు ఏ రైతులకు సంబంధించిన వారి పూర్తి వివరాలు వారు తీసుకున్న తేదీలను గుర్తించి వారి వారి బస్తాలను ఇవ్వాల్సిందిగా సూచించారు. ఇదంతా నాటకీయంగా దళారుల ఆధ్వర్యంలో అధికారుల ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లుగానే వాతావరణం ఉంది. ఏదేమైనా ఎన్ని ప్రభుత్వాలు మారినా అధికారుల పనితీరు మారడం లేదు దోచుకునే దళారుల వ్యవస్థ మారడం లేదు రైతన్న బతుకులు మారడం లేదు.....



# అరెస్ట్ చేస్తే కారణం నాకు రాతపూర్వకంగా చెప్పాలి: సుప్రీంకోర్టు

**ప్రతి అరెస్టుకూ రాతపూర్వక వివరాలు తప్పనిసరి -సర్వోన్నత న్యాయస్థానం**

**నిందితునికి అర్థమయ్యే భాషలో వివరించడం కచ్చితమని స్పష్టం**

**చట్టపర నిబంధనలు, నేరాల వివరాలు వెంటనే తెలియజేయాలి**

**మౌఖికంగానైనా చెప్పకపోతే అరెస్టు చెల్లదని హెచ్చరిక**

**తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాలకు పంపించాలని సుప్రీంకోర్టు ఆదేశం**



న్యూఢిల్లీ, నవంబర్ 7: దేశంలో ఆగమేఘాల మీద అరెస్టులు ఇక చెల్లవు. అరెస్ట్ సమయంలోనే నిందితునికి రాతపూర్వకంగా కారణాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేసులో పొందుపరిచిన చట్టాలు, నేరాల వివరాలు, వాటి సెక్షన్లు మొదలైన అంశాలు నిందితునికి అర్థమయ్యే భాషలో చెప్పాలని ఆదేశించింది. ముంబైలో జరిగిన బీఎండబ్ల్యూ ప్రమాద ఘటన కేసులో మిహిర్ రాజేశ్ షా పిటిషన్‌పై విచారణ చేపట్టి, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసీహ్‌ల ధర్మాసనం ఈ కీలక తీర్పు ఇచ్చింది. “భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1) ప్రకారం అరెస్ట్ చేసే వెంటనే కారణాలు తెలియజేయడం వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాథమిక రక్షణ,” అని జస్టిస్ మాసీహ్ పేర్కొన్నారు. మేజిస్ట్రేట్ ఎదుట రెండు గంటల్లోపు నిందితుడిని హాజరుచేస్తే తప్ప, అరెస్ట్ సమయంలోనే వివరాలు చెప్పాలన్నారు. ఒక వ్యక్తిని ఒకటి కంటే ఎక్కువ కేసుల్లో అరెస్ట్ చేస్తే, అన్ని కేసులకు సంబంధించిన చట్టాలు, సెక్షన్లు వేర్వేరుగా రాతపూర్వకంగా ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది. లిఖిత పద్ధతిలో వివరించలేని పరిస్థితుల్లో కనీసం మౌఖికంగానైనా చెప్పాలని, లేకపోతే ఆ అరెస్ట్ చెల్లదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాల హైకోర్టులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది. “నిందితునికి అర్థంకాని భాషలో వివరించడం లేదా సమాచారం ఇవ్వకపోవడం రాజ్యాంగంలోని 21, 22 అధికరణాలను ఉల్లంఘించినట్లే,” అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి: ఈసీకి బీఆర్ఎస్ విజ్ఞప్తి

**రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని విజ్ఞప్తి**

**హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందని ఫిర్యాదులో పేర్కొన్న బీఆర్ఎస్**

**పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని వెల్లడి**




కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, పోలీసులు ఎన్నికలలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కూడా సీఈసీకి ఫిర్యాదు చేసింది. పోలింగ్ రోజున మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఓట్ల రిగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే కేంద్ర బలగాలను నియమించాలని కోరింది. ఎన్నికల ప్రచారం సమయంలో ముస్లింలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్ పోటీలో మా గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

గోప్య అవగాహన కొనసాగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఎంఐఎం కుట్రలతో బీజేపీ ఎదుగుదల అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ‘మీట్ ద ప్రెస్’ కార్యక్రమంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారంలో వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నారని, ప్రజల సమస్యలపై ఎటువంటి సమాధానం ఇవ్వడంలేదని మండిపడ్డారు. సంక్షేమ హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా, కేవలం మజ్లిస్ అనుకూలత కోసం ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో ఇచ్చిన వాగ్దానాల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ క్యాలెండర్, మహిళలకు ఆర్థిక సహాయం, తక్కువ వడ్డీ రుణాలు, బంగారం పథకం, నిరుద్యోగ భృతి వంటి అంశాలు ఎక్కడున్నాయో ప్రశ్నించారు. హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని కిషన్‌రెడ్డి వివరించారు. ఆర్.ఆర్.ఆర్. తొలి దశ నిర్మాణానికి రూ. 15,627 కోట్ల ప్రాజెక్ట్ రూపకల్పన పూర్తైందని, త్వరలో కేబినెట్ ఆమోదం లభిస్తుందని తెలిపారు. నగరంలోని అంబర్‌పేట, ఉప్పల్, ఆరాంఘర్, కూకట్‌పల్లి%–%బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్లకు భారీ నిధులు కేటాయించినట్లు వివరించారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రతిష్టకు పరీక్ష: సీఎం రేవంత్

ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బృందాలు క్షేత్రస్థాయిలో బలంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ డివిజన్లలో ఉండి రోజువారీ ప్రచారం కొనసాగించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉదయం నుంచే ప్రజల మధ్య పర్యటించి, రాత్రివరకూ ప్రచారాన్ని కొనసాగించాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ముస్లిం, బీసీ ఓటర్ల మద్దతు కాంగ్రెస్‌కే వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. “బస్తీల్లో ఉన్న ప్రతి ఓటరినీ చేరుకోవాలి ౹ అదే మన విజయానికి మూలం,” అని సీఎం స్పష్టం చేశారు.

## ఫిరాయింపు కేసులో ఎమ్మెల్యేల విచారణ కొత్త దశలోకి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, జగదీశ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రతివాదుల తరఫున న్యాయవాదులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పలు ప్రశ్నలు సంధించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణలో తెల్లం వెంకటరావుపై దాఖలైన పిటిషన్‌పై ప్రశ్నలు సాగాయి. పార్టీ అనుమతి లేకుండా పిటిషన్ దాఖలు చేశారా, ఫిరాయింపు ఆరోపణలు వ్యక్తిగతంగానే చేశారా అనే అంశాలపై వివేకానంద్ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. వివేకానంద్ సమర్పించిన ఆధారాలు సర్టిఫైడ్ కాపీలా అనే ప్రశ్నపై న్యాయవాదుల మధ్య చర్చ చోటుచేసుకుంది. అలాగే డాక్టర్ సంజయ్‌పై జగదీశ్‌రెడ్డి సమర్పించిన సాక్ష్యాలపై కూడా వాదోపవాదాలు జరిగాయి. శుక్రవారం జరిగే విచారణలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల పిటిషన్లు చర్చకు వస్తాయి. ఆ తర్వాత విచారణ తాత్కాలికంగా వాయిదా పడే అవకాశం ఉంది. ఈ నెల 12, 13 తేదీల్లో మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు ౹ కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరుల కేసులు విచారణకు వస్తాయి. కడియం శ్రీహరి, దానం నాగేందర్ పిటిషన్లపై ఇంకా నిర్ణయం వెలువడాల్సి ఉందని వర్గాలు వెల్లడించాయి.



## ఘనంగా అఖండ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాచకొండ ఫోర్ట్ పైన అఖండ జ్యోతి ప్రజ్వలన



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ ఫోర్ట్ పైన కార్తీక పౌర్ణమి సందర్భంగా అఖండ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వీరపట్నం గంగమ్మకు హారతి ఇచ్చి గ్రామ గ్రామాల పురవీధుల నుండి భక్తుల ధూప దీప హారతిలను అందుకుంటూ రాచకొండ శివయ్య వరకు జరుగుతూ 11వ సారీ అఖండ జ్యోతి ప్రజ్వలన అంగరంగ వైభవంగా వెలిగించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఈ అఖండ జ్యోతి వెలిగించడం యొక్క ఉద్దేశం ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని వారు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సదా వెంకట్ రెడ్డి,ఓరుగంటి శ్రీనివాస్,సూరపెల్లి వెంకటేష్,గోర వీరేష్ గౌడ్,వంగరి రఘు,పత్రికా విలేకరి సింగం కృష్ణ,రవీందర్ రెడ్డి,భాస్కర్,చందు,భాను చందర్, ముత్యాల ,శివ, వెంకటేష్ ,రమేష్, వీరేశం, రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,భక్తులు తదితరులు,పాల్గొన్నారు.



## తన్నీరు సత్యనారాయణ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ , పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదారాబాద్ నార్సింగి ఓం కన్వెన్షన్ హాల్లో మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని దివంగత సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, భువనగిరి మాజీ శాసనసభ్యులు & బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో తుంగతుర్తి, భువనగిరి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## రాయికల్ లో బెంగళూరు బేకరీ కి జరిమాన




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం పరిధిలోని గాంధీ చౌక్ వద్ద గల బెంగళూరు బేకరి లో గడువు ముగిసిన వస్తువులు అమ్మినందుకు గాను తేదీ:01.11.2025 రోజున సానిటేషన్ సిబ్బందిచే షాప్ సీజ్ చేయడం జరిగినది. ఆ తదుపరి అట్టి బెంగళూరు బేకరి యజమాని షకీర్ కార్యాలయం కు వచ్చి ఇక ముందు చేసినచో లైసెన్సు రద్దు పరుచగలరని కోరగా అట్టి షాప్ యజమానికీ జరిమానా క్రింద రూ. 10,000/- విధించడం జరిగినది. అలాగే ఇట్టి తప్పిదం మళ్ళీ పునరావృత్తం అయినచో తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం షాప్ లైసెన్సు రద్దు పరిచి కేసు నమోదు చేయగలం అని హెచ్చరించి షాప్ కు అనుమతించనైనది. రాయికల్ పురపాలక సంఘం కమీషనర్ పత్రిక ప్రకటన లో తెలిపారు.



## కల్వకుర్తి శివాలయ గచ్చుబావి పునర్నిర్మాణ దిశగా ఐక్యత ఫౌండేషన్ ఆలోచన

### అమ్మపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి గుడి పునర్నిర్మాణం పనులు పరిసిలన

### అదే రీతిలో పాత గచ్చుబావికి కొత్త జీవం

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి, నవంబర్ 6 మిర్రర్ ప్రతినిధి:- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇటీవల శంషాబాద్‌లోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ పునరుద్ధరణ, కోనేరు శుద్ధి వంటి పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడి నమూనాను ఆధారంగా తీసుకొని కల్వకుర్తిలోని చారిత్రాత్మక శివాలయ గచ్చుబావి (కోనేరు) పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..కల్వకుర్తి శివాలయం గచ్చుబావి ఎంతో చారిత్రాత్మకమైనది. దానిని శుద్ధి చేసి పునరుద్ధరించడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడమే కాకుండా భవిష్యత్ తరాలకు సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేయడం లక్ష్యం” అని తెలిపారు. దేవాలయ పరిసరాల పరిశుభ్రత, కోనేరు శుద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, సాయి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

### బీసీ జేఏసీ వైస్ చైర్మన్, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి,తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనలు కార్యక్రమాలలో భాగంగా ఈరోజు అంబర్పేటలోని ఆలీ కేఫ్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ సగర మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన తర్వాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పులను సాకుగా చెప్పి ఇచ్చిన మాటను నిలుపుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగితే బీసీ ల ఆగ్రహానికి లోను కావలసి వస్తుందని హెచ్చరించారు. రాజకీయ పంతాలను పక్కనపెట్టి 60 శాతం జనాభా ఉన్న బీసీలకు న్యాయం చేసేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసమే ఆలోచించి బీసీలకు అన్యాయం చేస్తామంటే ఏ రాజకీయ పార్టీని రాష్ట్రంలో బీసీలు సహించరని స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీ వి.హెచ్ హనుమంతరావు, తెలంగాణ బీసీ జేఏసీ కోఆర్డినేటర్లు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జేఏసీ నాయకులు కనకాల శ్యాం కుర్మా, తాటికొండ విక్రమ్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, జాజుల లింగం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ - నారీశక్తి పై అవగాహన సదస్సు






కల్వకుర్తి, నవంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో గురువారం మాతృమండలి ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కే. నిర్మల,ముఖ్య వక్తలుగా ప్రవళిక మరియు సంధ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మాతృమూర్తులు కుటుంబ నిర్మాణానికి మూలస్తంభాలనీ, సుసంస్కృత సమాజ నిర్మాణంలో వారి పాత్ర అపారమనీ అన్నారు. నేటి యుగంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందని, చిన్న స్థాయి నుండి ప్రతి ఇంటిలో చెట్లను నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, నీరు%-%విద్యుత్ వనరులను ఆదా చేయడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళలు కేవలం కుటుంబ పరిమితుల్లోనే కాకుండా విద్య, సేవ, శాస్త్రం, సామాజిక రంగం తదితర అన్ని విభాగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. నారీశక్తి అంటే కేవలం శారీరక బలం కాదు, ఆత్మవిశ్వాసం, సహనశక్తి, ప్రేమాభావం, సమాజాన్ని మార్చే శక్తి అని వివరించారు. వారు మాతృమూర్తులను కుటుంబం, సమాజం, పర్యావరణం పట్ల సానుకూల దృక్పథంతో ముందుకు నడిపించాలని, పిల్లల్లో విలువల విద్యను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు, ప్రబంధ కార్మిక సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫీజ్ రియింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

### బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మనాల శేఖర్ డిమాండ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 6

రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలలకు వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. ఎంతో ప్రాముఖ్యం కలిగిన విద్యాశాఖ కు ఇప్పటి వరకు పూర్తి స్థాయి మంత్రి కూడా లేదు, ఉన్నత విద్య శాఖను ఎవరు పర్యవేక్షస్తున్నారో కూడా తెలియని పరిస్థితి. నిరుపేద విద్యార్థులపై భారం పడ కుండా నాటి సీఎం. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పథకానికి బకాయిలు ఇవ్వ కపోవడం చాలా విచారకరం. ప్రైవేట్ కళా శాలలు పేద విద్యార్థులకు విద్య, నిరుద్యోగులకు ఉపాధి ఇస్తున్నాయి. కానీ ప్రభుత్వం బకాయిలు ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫీజ్ రియిం బర్స్మెంట్ నిధులు కొంతలో కొంత అయినా వెంటనే విడుదల చేసి కళాశాలలు యధావిధిగా నడిచేటట్లు చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కళాశాల నిరవదిక బందు వల్లపేద విద్యార్థుల కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే ఎందరో నిరుద్యోగ యువకులు ఈ ప్రైవేట్ కళాశాలల వల్ల ఉపాధి పొందుతున్నారు. కావున ప్రభుత్వం సత్వరం స్పందించి విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కళాశాలల యజమానులతో సహృద్భావ వాతావరణం లో చర్చలు జరిపి సమస్య సామరస్య పూర్వకంగా పరిస్కరం చేయాలనీ బీజేవైఎం డిమాండ్ చేస్తున్నా%శీ%. ఇప్పుడు పరీక్షల సమయం ముంచుకోస్తుంది. ఈ సమయం లో కాలేజీలు మూతబడి ఉండటం సరి కాదు, విద్యార్థుల భవిష్యత్తుకు ముడి పడి ఉన్నది, విద్యార్థులు భవిష్యత్ లోమంచి ఫలితాలు సాధించాలి అంటే కళాశాలలు నిరవధికంగా నడుస్తూనే ఉండాలి. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని స్కాలర్‌షిప్‌లు బకాయి నిధులు వెంటనే విడుదల చెయ్యాలి. లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ప్రైవేట్ కళాశాలలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.



## సోలార్ వాడండి విద్యుత్ బిల్ తగ్గించుకోండి

### సోలార్ పవర్ పెట్టించుకోండి 78,000 ఆదా చేసుకోండి

దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్:: నల్గొండ జిల్లా దేవరకొండలో సోలార్ పవర్ ప్రాజెక్టు సంబంధించి టాటా మరియు ఆదాని గ్రూప్ కి సంబంధించిన ఏజెన్సీస్ స్థానిక అయ్యప్ప ఏజెన్సీస్వామి దేవాలయం పక్కన ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పాల్గొన్నారు ప్రధానమంత్రి గర్ కా యోజన స్కీం కింద 78 వేల రూపాయలు సబ్సిడీ ఉన్నదని మీయొక్క కరెంటు బిల్లును 10 సంవత్సరాలలో కట్టే బిల్లు ఈ సోలార్ సిస్టంకు ఈఎంఐ ద్వారా చెల్లిస్తే 25 సంవత్సరములు మీరు ఫ్రీ విద్యుత్ వాడుకోవచ్చని ఏ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మన యొక్క అకౌంట్ లో ప్రధానమంత్రి గర్ కా యోజనకింద 78 వేల రూపాయలు మన అకౌంట్ లో పడతాయని 1200 నుండి 1500 వరకు కరెంటు బిల్లులు వచ్చే ప్రతి ఒక్కరు సోలార్ ప్యానల్ ను పెట్టుకొని భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఒక భాగమైన సోలార్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శివ సాయి ఎనర్జీస్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధా శ్రీనివాస్ శివ సాయి మార్కెటింగ్ మేనేజర్ గల్లి రాంప్రసాద్ దేవరకొండ టాటా ఆదాని పవర్ ప్రాజెక్టు డీలర్ నీలా సంజీవ్ కుమార్ నల్గొండ జిల్లా మాది ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీరల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రల ప్రభాకర్ వాసవి కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి గుద్దేటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు...




## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్డం విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలలో విజ్డం హై స్కూల్ రాయికల్ కి చెందిన 8 మంది క్రీడాకారులు 12 విభాగాల్లో పథకాలు సాధించి జిల్లాస్థాయి కి ఎంపికయ్యారు. పాలడుగు శ్రేష్ఠ(డిస్కస్ త్రో గోల్డ్), దొంగ రేష్మ(200మీ రన్నింగ్ సిల్వర్ ),పడకంటి జాహ్నవి(డిస్కస్ త్రో సిల్వర్ ),చిదుమల్ల శాన్విక(100మీ, 200మీ, లాంగ్ జంప్ లో గోల్డ్ ),నోసిన మనీశ్వర్ సాయి(లాంగ్ జంప్, హై జంప్ లో సిల్వర్ ),కొత్త అక్షిత్(లాంగ్ జంప్, హై జంప్ లో గోల్డ్, 200 మీ రన్నింగ్ లో సిల్వర్), కాసారపు మహీధర్(డిస్కస్ త్రో లో సిల్వర్ )పథకాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఈ నెల 14,15 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటారని ఎస్ జిఎఫ్ మండల కన్వీనర్ కృష్ణ ప్రసాద్, పిఈటీ రవిష్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను విజ్డం హైస్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి అభినందించారు.



## మండల స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 6 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతి పూర్ ఉన్నత పాఠశాలలో రాయికల్ మండల పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ రాఘవులు తెలిపారు. ఇందులో భాగంగా అండర్ 14,17 బాల బాలికలకు పరుగు పందెములు, షాట్ పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హైజంప్, పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ నిర్వహణలోమండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్, పీడీ లు, పిఈటీ లు, రాజ్ గోపాల్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్, సుప్రియ, ప్రతాప్, గంగాధర్, రవీష్, సత్య, తుకారాం లు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన రామాజీపేట్ విద్యార్థులు

జగిత్యాల జిల్లాస్థాయి 100 మీటర్స్ 200 మీటర్స్ రన్నింగ్ పోటీలకు ఎంపికైన రామోజీపేట్ విద్యార్థులు భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట విద్యార్థినీలు గుర్రం అలేఖ్య గోల్డ్ మెడల్ 100 మీటర్లు 200 మీటర్ల పరుగులో సాధించడం జరిగింది గుర్రం నందిని డిస్కస్ త్రోలో మొదటి బహుమతి సాధించడం జరిగింది దీపక్ హై జంప్ ద్వితీయ స్థానం సాధించడం జరిగింది విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ గారు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.



## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్ఞం విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలలో విజ్ఞం హై స్కూల్ రాయికల్ కి చెందిన 8 మంది క్రీడాకారులు 12 విభాగాల్లో పథకాలు సాధించి జిల్లాస్థాయి కి ఎంపికయ్యారు.పాలడుగు శ్రేష్ఠ(డిస్కస్ త్రో గోల్డ్), దొంగ రేష్మ(200మీ రన్నింగ్ సిల్వర్ ),పడకంటి జాహ్నవి(డిస్కస్ త్రో సిల్వర్ ),చిదుమల్ల శాన్విక(100మీ, 200మీ, లాంగ్ జంప్ లో గోల్డ్ ),నోసిన మనీశ్వర్ సాయి(లాంగ్ జంప్, హై జంప్ లో సిల్వర్ ),కొత్త అక్షిత్(లాంగ్ జంప్, హై జంప్ లో గోల్డ్, 200 మీ రన్నింగ్ లో సిల్వర్), కాసారపు మహీధర్(డిస్కస్ త్రో లో సిల్వర్ )పథకాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఈ నెల 14,15 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటారని ఎస్ జిఎఫ్ మండల కన్వీనర్ కృష్ణ ప్రసాద్, పిఈటీ రవిష్ తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను విజ్ఞం హైస్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి అభినందించారు.



## కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో నల్ల కండువాలతో మౌన ప్రదర్శన

కల్వకుర్తి, నవంబర్ 6 మిర్రర్ ప్రతినిధి:- రాష్ట్ర బిసి జేఏసి పిలుపు మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును డిమాండ్ చేస్తూ కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో నల్ల కండువాలతో మౌన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, బీసీలకు న్యాయం చేయాలని "మేమెంతో మాకంతే" అంటూ నినాదాలు చేశారు. బిసి జేఏసి నేతలు మాట్లాడుతూ.."బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాము. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని 42 శాతం రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నేతలు సదానందం గౌడ్, రాజేందర్, గోపాల్, బానుచందర్,ఎముక జంగయ్య, సురేష్, జంగయ్య, దామోదర్ గౌడ్, శేఖర్ ముదిరాజ్, సైదుల్ యాదవ్, పాండు యాదవ్, రవి, రామ్ సాగర్, అమరేందర్, కృష్ణయ్య, సుధాకర్, సతీష్, రాజు, వీరస్వామి, , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలూరు లో గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని తెల్లజాతి, గేదె జాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా పశు వైద్య, శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ బోనగిరి నరేష్, రాయికల్ మండల పశువైద్యాధికారి శ్రీ జి అశోక్, పశు వైద్య సిబ్బంది ఎం ఏ ఖాళీక్ మహమ్మద్, అజమ్ ఖాన్, గంగాచారి, సంతోష్, గోపాలమిత్రుడు అనిల్ , ప్రేమ్, ఆలూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ మేక్కొండ రామ్ రెడ్డి, రైతులు నల్లాల ఆదిరెడ్డి, బర్ల పెద్దమనిషి పాల్గొన్నారు.




## హాస్పటల్ సిబ్బందికి బలరామ్ యాదవ్ బృందం కుర్చీలు అందజేత...

**కొండాపూర్ ఏరియా హాస్పిటల్ కి 50 కుర్చీలు అందజేసిన బలరామ్ యాదవ్ బృందం..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లోని ఏరియా హాస్పిటల్ లో 50 కుర్చీలు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపరింటెంట్ చంద్రకృష్ణ కు సన్నీయాదవ్, నాగరాజు యాదవ్ కలసి అందజేశారు . ప్రతీ రోజు వంద లాది మంది పేదలకి ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, నర్సు లు సిబ్బందికి ఇవి ఉపయోగకరంగా ఉంటాయని ఈ కుర్చీలను అందించడం జరిగింది అని సమాజ హితం కోసం తాము ఇలాంటి హితోధికంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం అని బలరామ్ యాదవ్ బృందం ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో , కాలనీవాసులు రమేష్ యాదవ్, సన్నీ యాదవ్, రాజమోహన్ రావు, కృష్ణ యాదవ్, అశోక్ స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సీపీఐ 100 ఏళ్ల ప్రస్థానం

**డిసెంబర్ 26న,ఖమ్మంలో 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలు**

**లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి**

**సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి**




దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26 న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగేసీపీఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పల్లా పర్వత రెడ్డి భవన్ లో జరిగిన సీపీఐ నియోజకవర్గ సమితి సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ...భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు.100 ఏళ్ల ఉత్సవాల సందర్భంగా పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ లో గత సంవత్సరం 26 న ప్రారంభమై దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సహంగా జరుగుతున్నాయని అన్నారు. బ్రిటిష్ వారి నుండి దేశ విముక్తి కి రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారాని అన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసిన జైలలో పెట్టిన అలుపెరగకుండా కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా ప్రజా సంఘాల నిర్మించి వ్యక్తచాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందని ఆయన అన్నారు దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని ఆయన అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి గద్దె దించడానికి జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని గుర్తు చేశారు ఆనాటి సాయిధ పోరాటమే అనేక ఉద్యమాలకు నిలువై అనేకమంది వీరులకు జన్మనిచ్చిందని ఆ స్ఫూర్తితోనే నేటికీ పోరాట గడ్డగా బాసిల్లుతున్నదని అన్నారు. పాలకులు భూసంస్కరణ చట్టం గరీబి హటావో బ్యాంకుల జాతీయకరణ అనేక సంస్కరణలను చేయాల్సి వచ్చిందని పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. నాగార్జునసాగర్ శ్రీ రామ్ సాగర్ సీతారామ ప్రాజెక్ట్ లాంటి అనేక ప్రాజెక్టుల సాధనలో పెరుగని పోరాటం సిపిఐ చేసిందని తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థకు పరిరక్షించేందుకు కార్మికుల సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందీ సిపిఐ అన్నారు సహజ వనరులను కాపాడేందుకు బయ్యారం ప్రాంతంలో లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద ఐరన్ ఊరును కాపాడడంలో శాసనసభలో వెలుపల నిరోచిత పాత్ర సిపిఐ నిర్వహించిందని ఆయన అన్నారు. 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షల ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని వేట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయలేదని దేశంలో ప్రజల మధ్య మత విదేశాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని అన్నారు. ఆరు దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులో టెలికాం గనులు చివరికి రక్షణ రంగా పరిశ్రమలను సైతం ప్రైవేటుకు కట్టబెడుతున్నారని అన్నారు. దేశ సంపదను దాని అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతూ సంపన్నులు మరింత సంపన్నులు అవుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులు కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు బిజెపి తెచ్చిందని వీటి రద్దు కొరకు సిపిఐ నిరంతరం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు దేశంలో కమ్యూనిస్టులు ఐక్యత మాపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింతగా బలపడాలని అందుకోసం నల్గొండ జిల్లాలో పార్టీ బలోపేతానికి గ్రామ శాఖల బలోపేతం చేసి నిర్మాణం దిశగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.శత వసంతాల ముగింపు సభకు ఖమ్మం నగరం వేదిక కావడం జరిగిందని ఈ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుండి దక్షిణాది రాష్ట్రాల నుండి వేదాలుగా ప్రజలు పాల్గొంటున్నారని సిపిఐ నల్గొండ జిల్లా పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు,సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు, సీపీఐ మండల కార్యదర్శులు బొడ్డుపల్లి వెంకటరమణ, కనకాచారి,సుదర్శన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,పోలె వెంకటయ్య, ఉప్పునుంతల వెంకటయ్య, జయరాములు, అచ్చయ్య,ఆంజనేయులు,రామస్వామి, పట్టణ కార్యదర్శి వల్లమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్**




దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ ::భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని కళ్లకు నల్ల రిబ్బన్స్ కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది అనంతరంఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ .. ..తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు దాదాపు 6 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికా ప్రణాళికల్లో (మానిఫెస్టో) స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఈ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తి అశ్రద్ధ చూపుతోంది. ఈ ఆలస్యం వల్ల విద్యార్థులు భారీ మొత్తాల్లో ఫీజు రుణాల్లో చిక్కుకుని, చదువు ఆపివేసే పరిస్థితికి నెలకొంది, ప్రభుత్వం ఇచ్చిన హామీలను మోసం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విదంగా ఒక వైపు ప్రైవేట్ కాలేజీ లు స్కాలర్షిప్ల కోసం బంద్ నిర్వాహిస్తుంటే మరోపక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలపై విజిలెన్స్ దాడులు నిర్వాహిస్తు ప్రైవేట్ కళాశాల యజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయిస్తు వేదిస్తున్నా పరిస్తితి ఉంది . విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలాను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్,వేణుదార్, మనోహర్, యశ్వంత్, జయంత్, సుందర్, అశోక్, మంజుల, హేమ, రజిత, అశ్విని, గీత, అనురాధ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# "సంజపూర్‌లో కుటుంబం పై మారణాయుధాలతో దాడి

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



కల్వకుర్తి నవంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండల పరిధిలోని సంజపూర్ గ్రామంలో గుర్రం జంగయ్య కుటుంబం పై దాడికి పాల్పడినటువంటి నిందితులను కఠినంగా శిక్షిస్తామని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. గురువారం ఆయన సంజాపూర్ లోని హత్యయత్న ఘటన జరిగిన వ్యవసాయ పొలాన్ని పరిశీలించారు. ఎలాంటి కనికరం



లేకుండా మానవ లక్షణాలను విస్మరించి అతి క్రూరంగా ఒక కుటుంబం పై మారణయుధాలతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచిన 6 గురు నిందితులలో 5 గురుని పట్టుకున్నామని, ఒకరి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. వీరి పై కఠిన చర్యలు తీసుకొని తగిన శిక్ష పడేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం 5 మంది అదుపులో ఉన్నారని ఈ దాడుల్లో చెర్కూర్ గ్రామానికి చెందిన ఇద్దరు, వెల్దండ మండలానికి చెందిన 4 గురు ఉన్నారని వెల్లడించారు. గాయపడ్డ పరమేష్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఎస్పీ వివరించారు. ఎస్పీ వెంట కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐ నాగార్జున, ఎస్ఐ మాధవ రెడ్డి ఉన్నారు.



## పెరుమాళ్ల చంద్రయ్య కు నివాళులర్పించిన తెలంగాణ మిషన్ భగీరథ్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, నవంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- తలకొండపల్లి మండలంలోని పెరుమాళ్ల చంద్రయ్య దశదిన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ్ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొని, వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్, మాజీ సర్పంచి లక్ష్మణ్ నాయక్, వీరేశం బుచ్చిబాబు, యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జయమాత గ్రూప్ సభ్యులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 6 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు వారం రోజున జగిత్యాల పట్టణానికి చెందిన జయమాత గ్రూప్ 20 మంది సభ్యులు అల్లిపూర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ పూజారి పాఠక్ సుధీర్ జయమాత గ్రూప్ సభ్యులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. అనంతరం, దీపదానం చేసి వన భజన కార్యక్రమంలో పాల్గొని ఆటపాటలతో సంతోషంగా ఆనందోత్సాహాలతో గడిపారు...

## నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తాం

### బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునూతల బాలకృష్ణ



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధిహైదరాబాద్ బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ గురువారం నాయి బ్రాహ్మణ జన జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునుంతల బాలకృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తరతరాలుగా తమ సాంప్రదాయ కుల వృత్తులైన క్షౌర, మంగళ, వాయిద్య ,గ్రామీణ వైద్యం ద్వారా సమాజానికి సేవలు అందిస్తున్నారని, నాయి బ్రాహ్మణుల చైతన్యానికి, నాయి బ్రాహ్మణుల స్థితిగతుల మార్పు కొరకు, నాయి బ్రాహ్మణ జీవన విధానంలో మార్పు, నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కొరకు నాయి బ్రాహ్మణ జన జాగృతి సంస్థ ఏర్పడిందని, రానున్న రోజుల్లో నాయి బ్రాహ్మణ సమస్యల కోసం తగు కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. సమాజంలో నాయి బ్రాహ్మణ క్షౌర కులస్తులు వివక్షకు గురవుతున్నారని, ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. క్షౌరశాలల ఏర్పాటుకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రక్రియ నేపథ్యంలో ఉప వర్గీకరణ చేసి అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణులకు సామాజిక న్యాయం పాటించాలన్నారు. రానున్న రోజుల్లో నాయి బ్రాహ్మణులను చైతన్యపరిచి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించే విధంగా గ్రామ, గ్రామాన తిరుగుతూ చైతన్య పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగిళ్ల ప్రవీణ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సికిలమెట్ల ప్రభాకర్, ఉపాధ్యక్షులు బిక్షపతి, సలహాదారుడు కొత్తపల్లి రవి, బొల్లంపల్లి విజయ్ కుమార్, గడల శివప్రసాద్, తదితర నాయి బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## బీఎస్పీ బలోపేతానికి ఆర్థికంగా సహకరించాలి:

### - జనకళ్యాణ్ దివాస్ ప్రారంభం.. తగరం సుభాష్ చంద్రబోస్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 06 : బీఎస్పీ పార్టీ బలోపేతానికి ఆర్థికంగా సహకారం అందించాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ కోరారు. మునుగోడు నియోజకవర్గంలో జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలో గురువారం ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని బహుజన ఉద్యోగుల వద్ద విరాళాలను సేకరించారు.అదేవిధంగా గ్రామస్తుల నుంచి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు పార్టీ బలోపేదానికి తన వంతుగా కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. 2026, జనవరి 15వ తేదీ వరకు జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి కత్తుల పరమేష్, నియోజకవర్గం కోశాధికారి మాధ రమేష్, చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు గడ్డమీది బాబు, లింగస్వామి, కోలుకుల పల్లి వెంకటేష్ బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ స్థాయి నాయకులు నరసింహ, తరుణ్, సాయితేజ, కోలుకులపల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సంగెం భీమలింగేశ్వరుడిని దేవాదాయ శాఖ చేర్చాలి

### - బీసీ సంఘం ఉపాధ్యక్షులు వరికుప్పల మధు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 06

యాదాద్రి జిల్లా సంగెం గ్రామంలో ఉన్నటువంటి గౌరీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రాన్ని ప్రభుత్వం వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంగెం గ్రామంలో ఉన్నటువంటి త్రివేణి సంఘమ భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రం చాలా ప్రసిద్ధి చెందిందని వందల సంవత్సరాలు చరిత్ర కలిగి ఉన్న పుణ్యక్షేత్రమని ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి కి చాలా పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుండి వేలమంది భక్తులు వచ్చి భీమలింగేశ్వరుడిని దర్శనం చేసుకుంటారని తెలిపారు.ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రానికి వచ్చి దర్శనం చేసుకుని ఈ యొక్క పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తానని నిధులు కేటాయిస్తున్నానని చెప్పడం జరిగిందినీ గుర్తుచేశారు.ఈ కార్తీక పౌర్ణమి కి భక్తులు తాకిడి ఎక్కువ ఉంటుందని సంగెం గ్రామ ప్రజలందరూ కలిసి కొన్ని చందాలు వేసుకొని తాత్కాలిక ఏర్పాట్లు చేయడం జరిగిందనీ తెలిపారు. ఎంతో మహిమలు కలిగిన భక్తుల కోరికలు తీర్చే ఈ భీమలింగేశ్వర స్వామీ పుణ్యక్షేత్రానికి శాశ్వతంగా ఉండేటట్లు మౌలిక వసతులు కల్పించి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఇంతటి ప్రసిద్ధి కలిగిన పుణ్యక్షేత్రాన్ని వెంటనే ప్రభుత్వం గుర్తించి నిత్యం ఇక్కడ పూజలు జరిగేటట్టు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దర్శించుకునే విధంగా అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుని వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి ఈయొక్క మహిమాన్విత పుణ్యక్షేత్రాన్ని మరింత ప్రాచుర్యంలోకి తేవాలని తెలిపారు. .




## మల్లఖంబ్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎదిగిన త్రినిటీ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 6 : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మల్లఖంబ్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని త్రినిటీ పాఠశాల విద్యార్థులు అండర్ 14 అండర్ 17 భాగాలలో బాలురు, బాలికలు అత్యంత ప్రతిభను కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించినట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. పాఠశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మంజుల, పాఠశాల చైర్మన్ కె.వి కృష్ణారావు తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ పాఠశాల నుండి పాల్గొన్న అండర్ 17 ఏళ్ల విభాగం (బాలురులో) శ్రీ హర్ష, 17 ఏళ్ల విభాగం (బాలికల్లో) స్టాండ్ బై చిత్రాక్షి, అక్షిత, 14 ఏళ్ల విభాగం (బాలురులో) బి. చరణ్ సాయి, ,సిహెచ్. విగ్నేష్, స్టాండ్ బై యన్. వేద మానస్,14 ఏళ్ల విభాగం (బాలికలు) స్టాండ్ బై కే ఆకాంక్ష, టీం ఛాంపియన్షిప్ గెలుచుకున్న 14 ఏళ్ల విభాగం (బాలికలు) నల్గొండ ద్వితీయ స్థానంలో నిలిచింది.17 ఏళ్ల విభాగం (బాలికలు) నల్గొండ ప్రథమ స్థానంలో నిలిచింది. 14 ఏళ్ల విభాగం (బాలురు) నల్గొండ ద్వితీయ స్థానంలో నిలిచింది. 17 ఏళ్ల విభాగం (బాలురు) నల్గొండ ప్రథమ స్థానంలో నిలిచింది. నేషనల్ సెలెక్ట్ అయిన వాళ్లు నేషనల్స్ లో కూడా మెడల్స్ తెచ్చుకోవాలని, అదే విధంగా నేషనల్ సెలెక్ట్ కానీ వాళ్లు బాగా ప్రాక్టీస్ చేసి అత్యున్నత ప్రతిభ కనపరచాలని, ముందు ముందు పోటీలలో నెగ్గాలని పాఠశాల ప్రిన్సిపల్ కమ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కే వి బి కృష్ణ రావు, మల్లఖంబ్ సమన్వయకర్తలు అనూష, మౌనిక, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్, కిరణ్, వెంకటేష్, నరేష్, కృష్ణమోహన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బాధలు పెట్టకండి, బకాయిలు చెల్లించండి

### మాత్మ గాంధీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శంకర్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 06

గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటు విద్యార్థులను, అటు కళాశాల యాజమాన్యాలను బాధలు పెడుతున్నదని, వెంటనే బకాయిలు చెల్లించాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శంకర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ ఉన్నత విద్యా సంస్థల సమైక్య ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో వలిగొండ రోడ్ గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి వివిధ కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు కలిసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ ,విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు బకాయిలు గత నాలుగు సంవత్సరాల నుండి సుమారుగా పదివేల కోట్లు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల ఉన్నత విద్యాసంస్థలు నడిపిస్తున్న యాజమాన్యాలకు ఆర్థిక భారం పెరిగి కళాశాల మూసి వేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు సంవత్సరాల నుండి డిగ్రీ కళాశాలలో అనేక సందర్భాల్లో ఉద్యమాలు రాస్తారోకోలు నిర్వహించామని తెలిపారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల ఫాతీ ఆధ్వర్యంలో ఈనెల మూడో తారీకు నుండి నిరవధిక బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 8న, తేదీన ఎల్బీ స్టేడియం లో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. ఇట్టి బంద్ ను ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు కనీసం ఐదువేల కోట్లు ఇచ్చేదాకా బంద్ విరమించుకునే ప్రసక్తి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర సంఘ సభ్యులతో చర్చలు జరిపి, సకాలంలో ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులకు జరగాల్సిన పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళటం కష్టమవుతుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమానికి మండల జూనియర్ కళాశాల యజమాన్యాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల డైరెక్టర్ చిలువేరు దుర్గయ్య, గాయత్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, మాతృ శ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి, శ్రీ చైతన్య పారామెడికల్ డైరెక్టర్ ఢిల్లీ శేఖర్ రెడ్డి, జేబీఎం ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, ప్రతిభ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు..

## రేపటి మంత్రి వర్గంలో 42 శాతం చట్టబద్దంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకోవాలి పార్టీ పరంగా ఒప్పుకోం

### ఉస్మానియా యూనివర్సిటీ రిజర్వేషన్ పెంపుకై 72 గంటలగా చేస్తున్న విద్యార్థుల దీక్షాలు విరమణ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 6....రేపటి మంత్రి వర్గ సమావేశంలో స్థానిక సంస్థలలో బి.సిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో చట్టబద్దంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకోవాలని పార్టీ పరంగా ఒప్పుకోనేదే లేదని తెలంగాణా బి.సి జాక్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్, కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం కు పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ జాక్ ఇచ్చిన పిలుపుమేరకు ఉస్మానియా యూనివర్సిటీలో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేయగా గురువారం తెలంగాణ బీసీ జాక్ అధ్యకులు ఆర్. కృష్ణయ్య విద్యార్థుల పళ్ళ రసం ఇచ్చి విరమణ చేయించారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు.గత నెల 18న జరిగిన బంద్ తో నైనా ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలు కళ్ళు తెరవాలని, బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం వచ్చింది. పోరాట ప్రతిభ పెరిగింది ఇప్పుడు సాదించకపోతే ఇంకా ఎప్పుడు సాధించమని హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243- డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారన్నారు. జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉందిని ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50 శాతం సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంఎరికల్ డాటా ఉంటే 50 శాతం సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోదాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారిగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు.ఈ దీక్షలలో కాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృథ్వి రాజ్ యాదవ్, జాతీయ బి.సి సంక్షేమ సంఘం కో అర్డినేటర్ డా.ర్యాగ అరుణ్ కుమార్, గుజ్జ సత్యం, దాసు సురేష్, జంపాల రాజేష్, కొమ్మనబోయిన సైదులు, చీరాల వంశి, మామిడాల రవి, బారి అశోక్ కుమార్, నూకల మధు యాదవ్, కోలా రాజశేఖర్, మూర్తి వెంకట్, సంతోష్, అశ్విని, శ్రీధర్, ఉదయ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ టెక్నాలజీ కళాశాల లో బీఫార్మసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 6... ఓయూ టెక్నాలజీ కళాశాలలో బీ ఫార్మసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్ వి. రమేష్ కుమార్ మాట్లాడుతూ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రస్థానం తెలుపుతూ నూతనముగా జాయిన్ అయిన ఫార్మసీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇది బీ ఫార్మసీ మూడవ బ్యాచ్ అని తెలిపారు.రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గురించి వివరించారు. బీ ఫార్మసీ విద్యార్థులకు ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ మొలుగరం కుమార్ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలము 108 ఏళ్ల చారిత్రక ప్రయాణంలో ఓయూ విద్యారంగంలో, సమాజ నిర్మాణంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు.ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక ర్యాంకింగ్స్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాధాన్యతను పొందాలన్న దిశగా అన్ని రంగాల్లో అభివృద్ధి, నాణ్యత, పరిశోధన, సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెడుతున్నామని వివరించారు. విద్యార్థులకు విశ్వస్థాయి విద్యను అందించాలన్నదే లక్ష్యమన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ 2025 లో 70 నుండి 53కు 17 స్థానాల మెరుగుదల తో దేశంలోని ప్రతిష్టాత్మక నీట్, ఐ ఐ టి లతో పోటీ పడి మంచి ర్యాంక్ ను అదే విధంగా క్యూ ఎస్ వరల్డ్ ఆసియా 2026 ర్యాంకింగ్ లో కూడా 470 వ ర్యాంక్ ను సాధించి ఆసియా ర్యాంకింగ్స్ లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి నిలిచిన ఏకైక యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీ అని తెలిపారు. గత ఏడాది కాలంలో ఓయు ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు.టెక్నాలజీ ని సామాన్య ప్రజలకు చేరే లా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఓయు లో బోధన, పరిశోధన, ఇన్నోవేషన్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అను నాలుగు ప్రధాన అంశాలు గా ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం అన్నారు.బీఫార్మసీ కి చాలా మంచి డిమాండ్ ఉందని,ఎం.బి.బి.ఎస్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్నటువంటి బ్రాంచ్ ఫార్మసీ బ్రాంచ్. డాక్టర్స్ ఈ సమాజానికి ఎంత అవసరమో ఫార్మసి నిపుణులు అంతే అవసరం అన్నారు.ప్రతి ఒక్కరూ పబ్లికేషన్స్ చేయాలి అని పరిశోధనను, ఇన్నోవేషన్ ను అలవరచుకొని స్టాండర్డ్ జర్నల్స్ లో పబ్లిష్ చేయాలి అన్నారు. అదే విధంగా ఫార్మసీ విద్యార్థులు నూతన టెక్నాలజీ నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ అందిపుచ్చు కోవాలి అన్నారు.ప్రతి విద్యార్థి తప్పకుండా తరగతులకు హాజరై విషయాలు నేర్చుకోవాలి అన్నారు. విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. అప్పుడు ఉద్యోగాలు వాటంతట అవే వస్తాయన్నారు. విద్యార్థులు జనరల్ నాలెడ్జి పెంచు కోవాలని మన చుట్టూ ఉన్న సమాజాన్ని అధ్యయనం చేయాలన్నారు. ప్రతి రోజు కొత్త విషయాలు నేర్చుకోవాలి ప్రతి సారి మనకు మనం అప్డేట్ చేసుకోవాలి అని తెలిపారు.విద్యార్థులు బ్రాంచి ఏదైనా తమకు కావాల్సిన నైపుణ్యాన్ని అలవర్చుకుంటే ప్రపంచ మార్కెట్ కు తగ్గట్లు మనము తయారవ్వచ్చని, ఉద్యోగాలు పొందే స్థితి నుండి ఉద్యోగాలు మనమే సృష్టించవచ్చని తెలియజేశారు. ప్రతి విద్యార్థి సూక్ష్మ పరిశీలన, శ్రద్ధగా వినడం, క్రమశిక్షణ, సమయ పాలన, నిరంతర అధ్యయనం, విభిన్నంగా ఆలోచించడం అనేవి అలవర్చుకోవాలి.విద్యార్థులు కేవలము చదువు లోనే కాదు, కల్చరల్ మరియు సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి వుండి ఆల్రౌండర్ గా ఉండాలి అన్నారు. వైస్ చాన్సలర్ ప్రసంగం ఎన్నో విలువైన విషయాలను తెలుపడం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కెమికల్ ఇంజినీరింగ్ హెడ్, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. శ్రీను నాయక్, హాస్టల్ వసతులు, కళాశాల వసతుల గురించి తెలియజేశారు.డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ మరియు సీనియర్ ప్రొఫెసర్ చింత సాయిలు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు టెక్నాలజి నీ సరైన రీతిలో ఉపయోగించుకొని జ్ఞానాన్ని సంపాదించు కోవచ్చు అన్నారు. విద్యార్థులు సునిశిత పరిశీలన, స్వీయ అధ్యయనం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చు అన్నారు.టెక్షైల్ టెక్నాలజీ హెడ్ సీనియర్ ప్రొఫెసర్ జె. హయవదన మాట్లాడుతూ ఓయు లో జాయిన్ అయిన విదార్థులు ఉన్నతశిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ప్రొఫెసర్ బి. రాజం,డా. ఎస్. అనిత, డా. అరుణా దేవి, డా. శిరీష , డా.కిరణ్, డా.స్రవంతి, డా.సాదం ఐలయ్య,డా. వి. భాస్కర్, ఫార్మసీ అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు, బీ ఫార్మసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఓయూ డిప్యూటీ రిజిస్ట్రార్ శారదా ను విధుల నుంచి తొలగించాలి...ఓయూ వామపక్ష,దళిత విద్యార్థి సంఘాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 6.....ఓయూ దళిత,వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్టర్ శారదని విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి, ఓఎస్డి ప్రొ.జితేందర్ నాయక్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో డిప్యూటీ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న శారద గారు సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చిన విద్యార్థుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించకుండా విద్యార్థులను మానసికంగా వేధిస్తుందని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల తరపున మాట్లాడడానికి వెళ్లిన ఏఐఎస్ఎ ఎఫ్ నాయకుడు ఉప్పల ఉదయ్ కుమార్ మీద అక్రమంగా కేసు పెట్టడాన్ని విద్యార్థి సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను వేధిస్తున్న విద్యార్థి సంఘాల తరపున మాట్లాడే విద్యార్థి సంఘ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టిన ఉద్యోగిని విధుల నుంచి తొలగించి మరియు కేసును వెనక్కి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, పిడిఎస్యు విజృంభణ రాష్ట్ర అధ్యక్షుడు అల్లూరి విజయ్, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకుడు పల్లెర్ల సుధాకర్, ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి అజయ్, పిడిఎస్యూ ఓయూ కార్యదర్శి ఆసిఫ్ ,మంద నవీన్, రీసెర్చ్ స్కాలర్ ఆర్ ఎల్ మూర్తి,ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు లెనిన్, కిరణ్ కుమార్, ఉదయ్ కుమార్, అశ్వన్, సుమన్, రీసెర్చ్ స్కాలర్ శశి తదితరులు పాల్గొన్నారు.